ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కిర్గిజ్స్థాన్ రాజధాని బిష్కెక్ లో ఈరోజు జరగనున్న 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు.
2. అమెరికాలోని యాష్‌విల్లే నగరంలో జి-20 ఆర్థిక మంత్రులు అలాగే కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంలో ఈరోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు.
3. క్షయ వ్యాధిపై పోరాటంలో విద్యా సంస్థలు, కార్యాలయాలను కూడా భాగస్వామ్యం చేస్తున్నామని, కార్మికులకు టీబీ స్క్రీనింగ్, సహాయాన్ని ఈఎస్ఐసీ మరింత బలపరుస్తోందని ప్రభుత్వం తెలియచేసింది.
4. అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ అంతర్జాతీయ ఫుట్ బాల్ నుంచి విరమించుకుంటున్నట్లు ప్రకటించారు.

**PM SCO MEET:**

కిర్గిజ్ స్థా న్ రాజధాని బిష్కెక్ లో ఈరోజు జరగనున్న ఇరవై ఆరవ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు. షాంఘై సహకార సంస్థ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈ సదస్సు జరుగుతోంది. చైనా, రష్యాలతో పాటు ఈ సంస్థలో పది సభ్య దేశాలు ఉన్నాయి. రెండు వేల పదిహేనో సంవత్సరం నుండి భారత్ ఇందులో పూర్తి సభ్య దేశంగా కొనసాగుతోంది. 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో ప్రసంగించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భద్రత, అనుసంధానత, అవకాశాల రంగాలలో భారతదేశ ప్రాధాన్యతలను స్పష్టం చేయనున్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదాలపై పోరులో ద్వంద్వ ప్రమాదాలను భారత్ నిలకడగా వ్యతిరేకిస్తూ వస్తోంది.

ప్రాంతీయ శాంతి, సమృద్ధి కోసం సభ్య దేశాల మధ్య మెరుగైన అనుసంధానత ఎంతో అవసరమని భారత్ భావిస్తోంది. అదే సమయంలో అనుసంధాన ప్రాజెక్టులు అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని భారత్ కోరుతోంది. సభ్య దేశాల యువతకు కొత్త అవకాశాలను కల్పించడం, స్టార్టప్ వ్యవస్థను ప్రోత్సహించడంపై కూడా భారత్ ప్రత్యేక దృష్టి పెట్టింది. కిర్గిజ్ స్థాన్ లో రెండు రోజుల పర్యటనలో భాగంగా నిన్న మొదటి రోజు బిష్కెక్ చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో రష్యా, ఇరాన్, కిర్గిజ్ రిపబ్లిక్, ఆర్మేనియా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో ద్వైపాక్షిక సంబంధాలలోని వివిధ అంశాలతో పాటు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై చర్చలు జరిగాయి. నిన్న సాయంత్రం బిష్కెక్ నందు ఇతర సభ్య దేశాల అధినేతలతో కలిసి ఆరవ ప్రపంచ నోమాడ్ క్రీడల అధికారిక ప్రారంభోత్సవ వేడుకలలో కూడా ప్రధానమంత్రి పాల్గొన్నారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ క్రీడా వేడుక సంచార జాతుల సంస్కృతి, వారసత్వాన్ని, వారి గొప్ప క్రీడా సంప్రదాయాలను ఘనంగా చాటిచెబుతుంది. క్రీడలలో పాల్గొంటున్న భారతీయ క్రీడాకారుల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. బిష్కెక్ నందు ప్రపంచ నోమాడ్ క్రీడల ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్నానని, భారతీయ బృందానికి నా శుభాకాంక్షలు అని మోదీ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. ఈ క్రీడలలో నూటికి పైగా దేశాల నుండి అథ్లెట్లు పాల్గొంటుండగా, ముప్పై మూడు క్రీడాకారులు, పది మంది భారతీయ వారసత్వాన్ని ప్రదర్శించే సభ్యులతో కలిపి మొత్తం ఎనభై ఏడుగురు సభ్యుల భారతీయ బృందం ఇందులో పాలుపంచుకుంటోంది. ఈ వేడుకకు హాజరైన ఇతర ప్రపంచ నాయకులలో టర్కీ అధ్యక్షుడు తయ్యీప్ ఎర్డోగన్, పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, కజకిస్థాన్ అధ్యక్షుడు కాస్సిమ్-జోమార్ట్ టోకాయెవ్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో ఉన్నారు.

**NSD**

**INDIA - G20 FINANCE MIN. MEET:**

అమెరికాలోని యాష్‌విల్లే నగరంలో రెండు రోజులుగా జరుగుతున్న జి-ఇరవై ఆర్థిక మంత్రులు, అలాగే కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంలో చివరి రోజున ఈరోజు భారతదేశం

పాల్గొంటోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. అమెరికా జి-ఇరవై అధ్యక్షతలో జరుగుతున్న ఈ సమావేశం ప్రపంచ ఆర్థిక వృద్ధి, ఆర్థిక స్థిరత్వం, పెరుగుతున్న రుణాలు, వాణిజ్యం, పెట్టుబడులు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలపై దృష్టి సారిస్తోంది. పెరుగుతున్న ప్రపంచ రుణాలను ఎదుర్కొనేందుకు బలమైన వృద్ధి, అధిక పెట్టుబడులు, మెరుగైన ఉత్పాదకత ఎంతో అవసరమని అమెరికా ఆర్థిక కార్యదర్శి స్కాట్ బెసెంట్ నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల అవసరాలను హైలైట్ చేయడానికి అలాగే సుస్థిర వృద్ధిని, వాణిజ్యాన్ని, పెట్టుబడులను ప్రోత్సహించడానికి భారతదేశం ఈ సమావేశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది.

**NSD**

**BELGIUM PM VISIT:**

బెల్జియం ప్రధానమంత్రి బార్ట్ డి వెవెర్ రేపటి నుండి మూడు రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మన ప్రధానమంత్రితో ద్వైపాక్షిక సంబంధాల పూర్తి స్థాయి అంశాలపై అలాగే ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద నేపథ్యంలో ఒక వాణిజ్య కార్యక్రమంలో ప్రధాని డి వెవెర్ ముఖ్య ప్రసంగం చేయనున్నారు. ఆయన ముంబైకి కూడా వెళ్లనున్నారు, అక్కడ వజ్రాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ రంగాలకు చెందిన వివిధ భాగస్వాములతో సమావేశమవుతారు. ఈ పర్యటన భారత్-బెల్జియం భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక అవకాశాన్ని అందిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**JOSHI- MNRE REVIEW MEETING:**

కొత్త పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కొత్త పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భారతదేశ హరిత వృద్ధిని వేగవంతం చేయడం, దేశవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలను బలోపేతం చేయడంపై ఈ సమావేశం దృష్టి సారించిందని, ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చినట్లు

జోషి ఒక సోషల్ మీడియా పోస్టులో తెలిపారు. పిఎం సూర్య ఘర్, పిఎం కుసుమ్, పిఎం-జన్మన్ వంటి కీలక కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును కూడా మంత్రి సమీక్షించారు. అమలులో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి, భారతదేశపు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

**NSD**

**KHARIF CROPS- AUGUST MONTH DATA:**

ఆగస్ట్ నెల ఇరవై ఎనిమిదవ తేదీ నాటికి ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం కోటి డెబ్బై ఒక్క లక్ష హెక్టార్లకు పైగా నమోదైనట్లు వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. నూట పధ్నాలుగు లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వరి సాగు చేయగా, మొత్తం పప్పుధాన్యాలు నూట పదిహేడు లక్షల హెక్టార్లకు పైగా ప్రాంతంలో వేశారు. మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం శ్రీ అన్న లేదా చిరుధాన్యాలు నూట డెబ్బై ఏడు లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో సాగు చేశారు. అదనంగా నూనెగింజలు నూట తొంబై లక్షల హెక్టార్లకు పైగా సాగు విస్తీర్ణాన్ని నమోదు చేశాయి.

**NSD**

**JAL SHAKTI- SUMMIT:**

సహకార సమాఖ్య స్ఫూర్తిని బలపరచడానికి, జాతీయ ప్రాధాన్యతలపై సమిష్టి బాధ్యతను పెంపొందించడానికి, కేంద్ర-రాష్ట్రాల మధ్య సన్నిహిత సహకారంతో ఫలితాలను వేగవంతం చేయడానికి జలశక్తి మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో ఒక సదస్సు  నిర్వహిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ప్రతిపాదించిన శాఖల సదస్సుల శ్రేణిలో ఈ సదస్సు మొదటిది. నీటి మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ల సమయానుకూల అమలు, జల్ సంచయ్ జన్ భాగీదారి -  క్యాచ్ ది రెయిన్, తాగునీటి వ్యవస్థల వనరుల స్థిరత్వం, జల్ జీవన్ మిషన్ రెండు దశ సున్నా కింద గ్రామీణ తాగునీటి సరఫరా పథకాల నిర్వహణ, సంరక్షణ అనే నాలుగు కీలక నేపథ్య విభాగాలపై ఈ రెండు రోజుల సదస్సు దృష్టి పెట్టనుంది. ప్రాజెక్ట్ అమలు, వివిధ సంస్థల మధ్య సమన్వయం, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పునరుద్ధరణ, డిజిటల్ పర్యవేక్షణ, ఆస్తుల నిర్వహణ, సమాజ

నేతృత్వంలోని నీటి పాలనను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చలు జరగనున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**NADDA- TB REVIEW MEETING:**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా ఈరోజు రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి చురుకైన పాలన, సమయానుకూల అమలు కోసం ఏర్పాటు చేసిన సమాచార సాంకేతికత ఆధారిత బహుళ-మాధ్యమ వేదిక అయిన పీఎం-ప్రగతి కింద క్షయవ్యాధి నిర్మూలన ప్రయత్నాల పురోగతిని సమీక్షించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కోసం అంతర మంత్రిత్వ శాఖల సమన్వయాన్ని బలోపేతం చేయడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. మై భారత్ వాలంటీర్ల ద్వారా యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ అలాగే ఎన్సీసీ క్యాడెట్ల ద్వారా రక్షణ మంత్రిత్వ శాఖ క్షేత్రస్థాయిలో అవగాహనను, ప్రచారాన్ని బలోపేతం చేస్తున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా, ఈ జాతీయ ప్రయత్నంలో విద్యా సంస్థలు, కార్యాలయాలను కూడా భాగస్వామ్యం చేస్తున్నామని, కార్మికులకు టీబీ స్క్రీనింగ్, సహాయాన్ని ఈఎస్ఐసీ మరింత బలపరుస్తోందని తెలిపింది.

**NSD**

**SC ACID ATTACK:**

ఆసిడ్ రిటైల్ అమ్మకంపై పూర్తిగా నిషేధం విధించాలా లేక మరింత కఠినమైన నిబంధనల పరిధిలోకి తీసుకురావాలా అనే అంశంపై కేంద్ర ప్రభుత్వ స్పందనను సుప్రీంకోర్టు కోరింది. ఆసిడ్ రిటైల్ అమ్మకాలను నియంత్రించడానికి రెండు వేల పదమూడు లో మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, అది ఇంకా సులభంగా అందుబాటులో ఉండటంపై వ్యక్తమవుతున్న ఆందోళనల మధ్య ఈ ఆదేశాలు వెలువడ్డాయి. ఆసిడ్ దాడి బాధితుల కోసం తగిన పునరావాస చర్యలను ఆరు వారాలలోపు రూపొందించాలని కేంద్రం, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కూడా కోర్టు ఆదేశించింది.

**NSD**

**MESSI RETIREMENT**:

అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు లయనెల్ మెస్సీ ఈరోజు రిటైర్మెంట్ ప్రకటించారు. దీనితో ఇరవై సంవత్సరాల అర్జెంటీనా కెరీర్‌కు ఆయన ముగింపు పలికారు. ఈ సుదీర్ఘ కెరీర్‌లో ఆయన ఒక ప్రపంచకప్ విజయం, రెండు కోపా అమెరికా టైటిళ్లు సాధించడంతో పాటు తన దేశం తరఫున రికార్డు స్థాయిలో రెండు వందల ఏడు మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించారు.

**NSD**

**PM SCO MEET:** Prime Minister Narendra Modi will address the 26th Shanghai Cooperation Organisation Summit in Bishkek, the capital of Kyrgyzstan, today. The Summit is being held to mark the 25th anniversary of the Shanghai Cooperation Organisation. The SCO has ten member countries, including China and Russia. India has been a full member of the SCO since 2017. ***Prime Minister Narendra Modi, in his address to the 26th Shanghai Cooperation Organisation Summit, will underline India's priorities in the areas of security, connectivity and opportunity. India has consistently opposed double standards in the fight against terrorism, separatism and extremism. India believes that greater connectivity among member countries is essential for peace and prosperity in the region. At the same time, connectivity projects must respect the sovereignty and territorial integrity of all countries. India has also been emphasising the need to create new opportunities for the youth of member countries and promote the startup ecosystem. India believes that the energy, innovation and entrepreneurship of young people can give a fresh impetus to regional development and cooperation.*** Prime Minister Narendra Modi, on the first day of his two-day visit to Kyrgyzstan yesterday, held bilateral meetings with the leaders of Russia, Iran, Kyrgyz Republic and Armenia on the sidelines of the Shanghai Cooperation Organisation Summit in Bishkek. The meetings covered various aspects of bilateral relations and issues of mutual interest. The Prime Minister also attended the official opening ceremony of the sixth World Nomad Games in Bishkek yesterday evening, along with leaders of other SCO member countries. The biennial sporting event celebrates the rich sporting traditions, culture and heritage of nomadic civilisations.

**INDIA - G20 FINANCE MIN. MEET:** India is taking part in the two-day G20 Finance Ministers and Central Bank Governors meeting in Asheville US on its final day today. Union Finance Minister Nirmala Sitharaman is leading India's delegation. The meeting, under the US G20 presidency, is focusing on global economic growth, financial stability, rising debt, trade, investment and reforms to the international financial system. US Treasury Secretary Scott Bessent has stressed the need for stronger growth, higher investment and better productivity to tackle growing global debt. India is using the meeting to highlight the needs of emerging economies and promote sustainable growth, trade and investment. New Delhi also wants to strengthen economic ties with G20 countries and present India as a major hub for manufacturing, technology and innovation.

**BELGIUM PM VISIT:** Prime Minister of Belgium Bart De Wever will be on a three day visit to India from tomorrow. During the visit, he will hold bilateral talks with Prime Minister Narenda Modi to discuss the entire spectrum of bilateral relations and regional and global issues of mutual interest. Prime Minister De Wever will also deliver a keynote address at a business event, in the context of the India-EU Free Trade Agreement (FTA). He will also travel to Mumbai, where he will engage with various stakeholders including from the diamond, ports and logistics sectors. The External Affairs Ministry said the visit will provide an opportunity to further strengthen the India-Belgium partnership. It will also advance cooperation in areas of mutual interest, including trade and investment, defense and security, technology, renewable energy, connectivity and people-to-people ties. The ministry added that it will further deepen India-EU and India-Europe engagement.

**JOSHI- MNRE REVIEW MEETING:** New and Renewable Energy Minister, Pralhad Joshi held a comprehensive review meeting with senior officials of Ministry of New and Renewable Energy. In a social media post, Mr Joshi said that the meeting focused on accelerating India's green growth and strengthening Renewable Energy initiatives across the country, with a special focus on the North Eastern States. The Minister also reviewed the implementation of key Central Government schemes, including PM Surya Ghar, PM KUSUM and PM-JANMAN and discussed measures to address implementation challenges and unlock India's renewable energy potential. On the occasion, Mr Joshi directed officials to

further strengthen renewable energy activities, expand access to clean energy and ensure that the benefits of sustainable development reach every corner of the country, in the journey towards a Viksit Bharat.

**KHARIF CROPS- AUGUST MONTH DATA:** The Ministry of Agriculture and Farmers Welfare has informed that the progress of area coverage under Kharif Crops has recorded more than one thousand 71 lakh hectare area as of 28th of this month. It added that the rice has been grown over more than 414 lakh hectare area, while total pulses was sown over more than 115 lakh hectare areas. According to the Ministry, Shri Anna cum Coarse cereals were cultivated in over 177 lakh hectare area. Additionally, the area cultivated with Oilseeds was recorded with area coverage of more than 190 lakh hectares.

**JAL SHAKTI- SUMMIT:** Jal Shakti Ministry will host the two day Department Summit in New Delhi today to strengthen cooperative federalism, foster collective ownership of national priorities and accelerate outcomes through closer Centre-State collaboration. The Summit is the first in a series of Departmental Summits envisioned by Prime Minister Narendra Modi as an innovative platform. The two-day Summit will focus on four key thematic pillars including timely implementation of water infrastructure projects, Jal Sanchay Jan Bhagidari-Catch the Rain, source sustainability of drinking water systems and operation and maintenance of rural drinking water supply schemes under Jal Jeevan Mission 2.0. The Ministry said that discussions will cover project implementation, inter-agency coordination, water conservation, rainwater harvesting, groundwater recharge, digital monitoring, asset management and strengthening community-led water governance.

**NADDA- TB REVIEW MEETING:** Union Minister of Health and Family Welfare J.P. Nadda today reviewed the progress of TB elimination efforts under PM-PRAGATI, the ICT-enabled, multi-modal platform for Pro-Active Governance and Timely Implementation, with Minister of State for Defence Sanjay Seth. The meeting focused on strengthening inter-ministerial convergence for the TB Mukt Bharat Abhiyaan. Ministry of Health in a social media post said that the review emphasised measurable outcomes and tangible grassroots impact through early detection, prevention, community awareness, screening and sustained community mobilisaion. It added that the Ministry of Youth Affairs and Sports through MY Bharat volunteers, and

the Ministry of Defence through NCC cadets, are strengthening field-level outreach and awareness. Besides, educational institutions and workplaces are also being brought into the national effort, with ESIC strengthening TB screening and support for workers.

**SC ACID ATTACK:** The Supreme Court has sought the Centre's response on whether the retail sale of acid should be completely banned or brought under stricter regulation. The direction came amid concerns over the continued easy availability of acid, despite guidelines issued in 2013 to regulate its retail sale. The court also directed the Centre, all states and Union Territories to formulate appropriate rehabilitation measures for victims of acid attacks within six weeks. It asked the Union government to consider framing a model rehabilitation scheme and providing necessary assistance to states for its effective implementation. The court said the rehabilitation measures should cover compensation, rehabilitation, medical assistance and free education up to higher levels for acid attack victims.